COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది: 15 జూలై, 2019.

**విద్యుత్ ఒప్పందాలు సమీక్షించాల్సిందే: సిపిఎం రాష్ట్ర కమిటీ**

రాష్ట్ర ప్రజలపైన, ఖజానాపైన భారాన్ని తగ్గించడానికి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. కేంద్రం సృష్టిస్తున్న అడ్డంకులను అధిగమించి, తొలుత తాను ప్రకటించిన రీతిలో పిపిఎలను సమీక్షించి, ప్రజలకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం పేరిట గత రాష్ట్ర ప్రభుత్వం సౌర, పవన విద్యుదుత్పత్తి కంపెనీలతో అధిక రేట్లకు కొనుగోలు ఒప్పందాలు చేసుకొని, ప్రజలపై పెనుభారాలు మోపింది. డిస్కాములకు, తద్వారా రాష్ట్ర ఖజానాకు తీవ్ర నష్టం జరిగింది. అధిక రేట్లతో పిపిఎలు చేసుకుంటున్నారని ఆయా సందర్భాల్లో జరిగిన పబ్లిక్ హియరింగుల్లో పాల్గొన్న సిపిఎం ప్రతినిధులు, కొందరు విద్యుత్ రంగ నిపుణులు వాదనలు వినిపించినా ఆనాటి సర్కారు కల్లబొల్లి మాటలతో వాటిని తిరస్కరించింది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో యూనిట్ రూ. 2.44తో ఒప్పందాలు కుదుర్చుకోగా తెలుగు దేశం ప్రభుత్వం రూ. 4.63కు ఒప్పందాలు చేసుకుంది. ఫలితంగా రాష్ట్ర వినియోగదార్లపై విద్యుత్ ఛార్జీల భారం పెరిగింది. రాష్ట్ర ఖజానాకు రూ. 2,636 కోట్ల మేర నష్టం వాటిల్లిందని జూన్ 26న ముఖ్యమంత్రి జగన్ వెల్లడించారు. పిపిఎలను సమీక్షించి, రేట్లు తగ్గించేలా మంత్రివర్గ ఉపసంఘాన్ని, నిపుణుల కమిటీని నియమించారు. పిపిఎలు సమీక్షించవద్దంటూ ఆ వెంటనే కేంద్ర ఇంధన కార్యదర్శి ఒక లేఖ రాయగా, జూలై 9న కేంద్ర మంత్రి మరో లేఖ రాయడం అన్యాయం. రాష్ట్ర వినియోగదారులను, ఖజానాను కాపాడుతానంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాల్సిందిపోయి ప్రైవేటు విద్యుత్ కంపెనీలకు, అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు నిలిచే రీతిలో వ్యవహరించడం కేంద్రానికి తగదు.

రాష్ట్ర ప్రభుత్వం తన ప్రకటనకు కట్టుబడి పిపిఎల సమీక్షను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి, కంపెనీలు కాజేసిన సొమ్ము కక్కించాలనీ, రేట్లు పునర్నిర్ణయించి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతున్నాము. రాష్ట్రానికి నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ కుయుక్తుల్ని తిప్పికొట్టాలనీ, అందుకు రాష్ట్ర ప్రజల, రాజకీయ పార్టీల మద్దతును సమీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి